జగదానంద కారకుడు.. శ్రీరాముని నామ స్మరణతో ఊరూవాడా తరించింది. సోమవారం అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు.

జగదానంద కారకా..


ఎల్‌బీనగర్: హయత్‌నగర్‌లో


మలక్‌పేట: వివిధ వేషాధారణల్లో ఈఎన్‌డీవి నారాయణ స్కూల్ విద్యార్థులు


ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డి నగర్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


ఎల్‌బీనగర్: కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయంలో..


ఎల్‌బీనగర్: చంపాపేట నిర్మలానగర్‌లో అన్నదానం


ఎల్‌బీనగర్: వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లో ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి


ఎల్‌బీనగర్: మన్సూరాబాద్‌లో ఊరేగింపులో..


ఎల్‌బీనగర్: చైతన్యపురిలో మల్‌రెడ్డి రాంరెడ్డి


ఎల్‌బీనగర్: లింగోజిగూడలో కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి


సైదాబాద్: పూజల్లో కార్పొరేటర్ జంగం శ్వేత దంపతులు


సైదాబాద్: సైదాబాద్ ఫ్రెండ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో..


వనస్థలిపురం: ఊరేగింపులో ఏసీపీ భీమ్‌రెడ్డి


వనస్థలిపురం: అభిమన్యు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర సేవకులకు సత్కారం


వనస్థలిపురం: వనస్థలిపురం రైతుబజారు వద్ద..


నాగోలు: కొత్తపేటలో హాజరైన కార్పొరేటర్లు..


చాదర్‌ఘాట్: పూజల్లో పాల్గొన్న సీఐ ప్రకాశ్‌రెడ్డి


దిల్‌సుఖ్‌నగర్: అష్టలక్ష్మి ఆలయం నుంచి రథయాత్ర


మలక్‌పేట: ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీ టీ జంక్షన్ వద్ద కార్పొరేటర్ భాగ్యలక్ష్మి దంపతులు

ప్రణాళికాబద్ధంగా సమస్యల పరిష్కారం


ద్వారకానగర్ కాలనీ కమ్యూనిటీహాల్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే

హస్తినాపురం: నియోజకవర్గంలో ప్రధాన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో రూ.2.91 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. భీమానగర్ కాలనీలో పార్కు ప్రహరీ నిర్మాణ పనులతో పాటు సాయిగణేశ్‌నగర్ కాలనీ, సాగర్ ఎన్‌క్లేవ్ కాలనీ, ద్వారకానగర్ కాలనీ, విశ్వేశ్వరయ్య ఇంజినీర్స్ కాలనీ, ఆర్‌కేఆర్ ఎన్‌క్లేవ్ కాలనీల్లో సీసీ రోడ్డు నిర్మాణాలకు సుధీర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వాటిలో చాలా సమస్యలు పరిష్కరించామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆండోజు సత్యంచారి, మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్, ద్వారకానగర్ కాలనీ ప్రతినిధి నర్సింహారెడ్డి, రఘుమారెడ్డి, శివారెడ్డి, నాగిరెడ్డి, సయ్యద్, చారి, లిక్కి ఇంద్రారెడ్డి, సాయి యాదవ్, శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

జనాభాకు అనుగుణంగా వసతులు


డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

హస్తినాపురం: డివిజన్ పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. సోమవారం హస్తినాపురం డివిజన్ పరిధిలోని గోకుల్ ఎన్‌క్లేవ్ ఫేజ్–2లో రూ.8.75 లక్షలతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించడంతో పాటు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు కాయితి జగన్‌మోహన్‌రెడ్డి, ప్రతినిధులు అశోక్‌రావు, శంకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, దేరింగుల కృష్ణ, మమత, మల్లేశ్‌గౌడ్, రాంచంద్రనాయక్, జానకిరామ్ నాయక్ పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి


అధికారికి సమ్మె నోటీస్ అందజేస్తున్న నాయకులు

దిల్‌సుఖ్‌నగర్: వచ్చే నెల 16న దేశవ్యాప్తంగా జరగనున్న సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ సరూర్‌నగర్ సర్కిల్ నాయకులు వీరయ్య, కట్ట శ్రీనివాస్, గోపినాయక్ పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం జాయింట్ ప్లాట్‌ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి వెంకట్ లక్ష్మికి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26,000, పెన్షన్ రూ.10,000 అందించడంతో పాటు విద్యుత్ సవరణ బిల్లు–2022ను రద్దు చేయాలి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జీఓలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సీహెచ్ వెంకన్న, ఎలయ్య, మార్కెట్ హమాలీలు పాల్గొన్నారు

అక్షింతలతో రాముని చిత్రం


శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఎల్‌బీనగర్‌కు చెందిన చిత్రకారుడు, కార్టూనిస్టు నాగార్జునపు రాము అయోధ్య అక్షింతలతో సోమవారం శ్రీరాముని చిత్రాన్ని తీర్చిదిద్దారు. ఈ చిత్రాన్ని కేవలం గంట వ్యవధిలో రూపొందించినట్లు రాము తెలిపారు. – నాగోలు

రాష్ట్ర రవాణా శాఖ 'కానిస్టేబుల్స్' ఎన్నిక


అసోసియేషన్ నూతన కార్యవర్గం

నాగోలు: రాష్ట్ర రవాణా శాఖ కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ సమావేశం సోమవారం నాగోలులో ఆర్టీఏ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా జి. శ్రీనివాస్, అధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ప్రతీక్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా గోవింద్ రాజ్, కోశాధికారి హనుమంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం .నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా సిహెచ్ శ్రీనివాస్, చంద్రశేఖర్, గౌతమి భవానీ, సహాయ కార్యదర్శులుగా నవీన్‌కుమార్, గంగాధర్, సింధూజ ఎన్నికయ్యారు. ఎలక్షన్ అధికారులు ప్రదీప్, ముంతాజ్ ఆధ్వర్యంలో కార్యవర్గం ఎన్నికైంది.

రోడ్డు భద్రతపై ఆటోడ్రైవర్లకు అవగాహన


ఆటోడ్రైవర్లచే ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంవీఐ

మలక్‌పేట: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మలక్‌పేట ఆర్టీఓ సుభాశ్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత నియమావళిని పాటిస్తామని ఆటోడ్రైవర్ల రోడ్డు చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఆటోల్లో ఆరుగురికి మించిన స్కూల్ పిల్లలను తీసుకెళ్లకూడదన్నారు. భీమా, ఫిట్‌నెస్, పొల్యూషన్ తదితర పత్రాలు క్రమం తప్పకుండా రెన్యూవల్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంవీఐలు రమేశ్‌బాబు, నరేంద్రపాల్ సింగ్, ఉమ, మున్ని, అరుణ, ఏఎంవీఐలు రజినీ, సైదా, ఏటలు విజయ్, ప్రవీణ్, మధుకర్ పాల్గొన్నారు.

వందల ఏళ్ల కల సాకారం


హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొన్న మురళీధర్‌రావు

నాగోలు: శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా కొత్తపేట హనుమాన్ యువ సేన అధ్యక్షుడు యష్పాల్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం హనుమాన్ పారాయణం, భజన, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ నాయకుడు, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జీ మురళీధర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది కరసేవకుల త్యాగం వల్లనే ఐదు వందల ఏళ్ల కల సాకారం అయ్యిందన్నారు. కార్యక్రమంలో కాటదాస్ గౌడ్, లింగాల నాగేశ్వరరావు, కులకర్ణి, భాస్కర్, కిరణ్, గౌరవ, వినోద్, తరుణ్ సింగ్, వరుణ్ సింగ్, అవినాశ్, సంప్రీత్, వెంకట్, యశ్వంతు, విష్ణు, అభిషేక్ అభినయ, కిరణ్ పాల్గొన్నారు.

అగ్రికల్చర్ కాలనీ నూతన సంఘం


ర్యాలీ చేస్తున్న నూతన సంఘం సభ్యులు

హస్తినాపురం: డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్‌కాలనీ నూతన సంక్షేమ సంఘం ఆదివారం రాత్రి ఎన్నికైంది. కాలనీలో మొత్తం 569 ఓటర్లు ఉండగా 539 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అధ్యక్షుడిగా పోటీ చేసిన సి.చంద్రమోహన్‌రెడ్డి 191 ఓట్ల మెజార్టీతో మణిపాల్‌రెడ్డిపై విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా సుబ్బారావు, కోశాధికారిగా జితేందర్‌రెడ్డి, ఎన్నికయ్యారు. ఈక్రమంలో నూతన సంఘం సభ్యులు ఆదివారం రాత్రి కాలనీలో ఊరేగింపు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. అనంతరం సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధి కోసం కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు గంటా చంద్రశేఖర్‌రెడ్డి, గొడసు రఘుమారెడ్డి, తేనేటి బుచ్చిరెడ్డి, గౌతారెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆమన్‌గంటి జగత్‌రెడ్డి, కాకులవరం శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గడ్డం నవీన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నరేశ్ యాదవ్, చిట్టిపోలు రాము పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్: మరమ్మతులు, ఇతర పనుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని నేడు(మంగళవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11 వరకు ఎంబీటీ హట్, మెహ్ది కార్నర్, అఫ్జల్ ఖానా, గ్రీన్‌ల్యాండ్ పరిసర ప్రాంతాలు.. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు గుడ్డిబౌలి, చంచల్‌గూడ, జాంజాం మెడికల్ హాల్, మదీనా మసీద్ పరిసర ప్రాంతాలు..మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు డబీర్‌పురా బ్రిడ్జ్, షా కాలనీ, ముంతాజ్ కాలనీ, గ్రేవ్ యార్డ్, డైనమిక్ స్కూల్, మినాజ్ స్కూల్ పరిసర ప్రాంతాలు.. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 వరకు కుర్మగూడ, గుడ్డిబౌలి, చామ్నీ, జూనియర్ కాలేజ్, ఏక్ ఖానా మజీద్, మౌలానా హోటల్ పరిసర ప్రాంతాలు.. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 వరకు పర్‌ఫెక్ట్ స్కూల్, పూలతోట, పీఎస్ పీటీ, భూలక్ష్మీ టెంపుల్ పరిసర ప్రాంతాలు..సాయంత్రం 5 నుంచి 6 వరకు అజీమ్ సైకిల్ ట్యాక్సీ, చామ్నీ, 82 బస్ స్టాప్, భాగేజారా, యాకత్‌పురా నాలా పరిసర ప్రాంతాల్లో కరెంట్ ఉండదు.

రైతుబజార్లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట లోకల్ 17, వంకాయ 18, బెండ 35, పచ్చిమిర్చి 50, కాకర 35, బీర 45, క్యాలీఫ్లవర్ 18, క్యాబేజీ 19, క్యారెట్ 25, దొండ 21, ఆలు 23, ఉల్లి 22, గోకర 45, దోస 21, సొరకాయ 9, పొట్ల 13, అరటికాయ 9, చిక్కుడు 28, అర్వి 65, మునగ 75, చిలగడదుంప 55, బీట్‌రూట్ 15, కీర 21, ఫ్రెంచ్ బీన్స్ 45, కాప్సికమ్ 50. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

రాహుల్‌గాంధీపై దాడి హేయం

ఎల్‌బీనగర్: ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై జరిగిన దాడి హేయమైన చర్య అని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ అన్నారు. భారత్ జోడో యాత్రలో భాగంగా అస్సాం నిర్వహిస్తున్న పాదయాత్రలో ఆయనపై జరిగిన దాడిని సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. దాడిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

వ్యర్థాల పారబోత.. జరిమానా విధింపు

ఎల్‌బీనగర్: యూజర్ చార్జీలు చెల్లించకుండా నిర్మాణ వ్యర్థాలు ఎథేచ్ఛగా పారబోస్తున్న ప్రైవేట్ ట్రక్కులకు ఎల్‌బీనగర్ జోనల్ అధికారులు సోమవారం జరిమానాలు విధించారు. ఎల్‌బీనగర్ జోనల్ కాప్రా సర్కిల్ పరిధిలో రూ.75 వేలు, ఉప్పల్ సర్కిల్ పరిధిలో రూ.25 వేలు, హయత్‌నగర్ సర్కిల్ పరిధిలో రూ.10 వేలు, ఎల్‌బీనగర్ సర్కిల్ పరిధిలో రూ.75 వేలు, సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలో రూ.25 వేలు జరిమానా విధించారు. ఐదు సర్కిళ్లలో రూ.2.10 లక్షలు వసూలు చేసినట్టు అధికారులు తెలిపారు. నిర్మాణ వ్యర్థాల కోసం కాప్రా సర్కిల్ పరిధిలో సరాకేతన్, ఉప్పల్ పరిధిలో దేవేందర్ నగర్, హయత్‌నగర్ సర్కిల్ పరిధిలో జీఎస్ఐ రోడ్డులోని డంపింగ్ యార్డులు కేటాయించామని వారు తెలిపారు. నిర్మాణ వ్యర్థాలను యూజర్ చార్జీలు చెల్లించకుండా వేస్తే మొదటి తప్పు కింద రూ.25 వేలు, రెండోసారి రూ.50 వేలు, మూడోసారి రూ.లక్ష జరిమానాలు విధిస్తామని అధికారులు హెచ్చరించారు.

'ప్రజావాణి'కి స్పందన కరువు



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

లింగోజిగూడ: ఎల్‌బీనగర్ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి స్పందన కరువైంది. కార్యక్రమాన్ని జోనల్ కమిషనర్ పంకజ ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఫిర్యాదులు స్వీకరించారు. ఇందులో కేవలం మూడు ఫిర్యాదులు మాత్రమే ఉన్నాయని పంకజ తెలిపారు. దీంతో పాటు ఎల్‌బీనగర్ 3, 4, 5 సర్కిళ్లలో నిర్వహించిన ప్రజావాణికి ఒక్క ఫిర్యాదు కూడా అందలేదని అధికారులు చెప్పారు.

కరసేవకుడికి సన్మానం


కరసేవకుడు శివశంకర్‌గౌడ్‌ను సన్మానించిన సామ సుందర్‌రెడ్డి

సైదాబాద్: మూడు దశాబ్దాల క్రితం రామ మందిర నిర్మాణం కోసం శ్రమించిన కరసేవకుల కల ఫలించిందని యాకత్‌పురా నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ సామ సుందర్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ఐఎస్‌సదన్ డివిజన్‌కు చెందిన కరసేవకుడు శివశంకర్‌గౌడ్‌ను సోమవారం సుందర్‌రెడ్డి కలిసి సన్మానించారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మెట్టు భాస్కర్‌రెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సమస్యలపై గ్రీవెన్స్ సమావేశం

హుడాకాంప్లెక్స్: విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం బుధవారం ఉదయం 10.30 గంటలకు మధ్యాహ్నం ఒంటి గంట వరకు హయత్‌నగర్‌లోని అసిస్టెంట్ డివిజినల్ ఇంజినీర్ కార్యాయలయం (ఆటోనగర్) వద్ద కన్జూమర్ గ్రీవెన్సెస్ సమావేశం నిర్వహించనున్నట్లు డీఈ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

సమస్యలు పరిష్కరించండి

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలోని వాదే ముస్తఫా బస్తీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డికి విన్నవించారు. ఈ మేరకు మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్, పార్టీ నాయకులు సయ్యద్ హుస్సేన్, అజ్జులు సోమవారం ఎమ్మెల్యేను ఆమె నివాసంలో కలిసి సమస్యలు వివరించారు. గతంలోనే నిధులు మంజూరయినప్పటికీ ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు.

PUBLIC NOTICE

All the General public here by informed through this paper publications, my clients M. Nagamani & Others has filed GWOP No. 2 of 2024 before the Hon'ble Principal Dist. Judge, R.R.Dist. Court L.B.Nagar to permit them to sale of the schedule property of minors. The same is posted on 07.02.2024 for notice, any body, any person or organigation has any objections or any right interest over the schedule of property, they may appear before the above court on 07.02.2024 at 10.30 am in person or through Advocate or otherwise the Hon'ble Court will go forward with further proceedings after that no objection can be considered. As per the order of Hon'ble Principal Dist. Court, R.R.Dist. we are here with publishing this notice

Schedule of Property

All that the part and parcel of the open land bearing Plot No. 247 North part, admeasuring 37.5 Sq.Yards, Plot No. 248 south part, admeasuring 75 Sq. Yards, totaling land admeasuring 112.5 Sq. Yads eaqualant to 94.06 Sq. Meters (Out of 220 Sq.Yards) in Sy. No. 415 and 416 Situated at Pasumamula Village, Hayathnagar Mandal, R.R.Dist. and Bounded by North: Plot No. 248 North Part, South: Plot No. 247 South Part, East: 25' Wide Road, West: Plot No. 244 & 245.

Sd/- G.Sanjeeva Reddy
Supreme Court Advocate,
H.No. 1-5-1079, Maruthi Nagar,
Kothapet, Hyderabad- 500060.
Cell: 9885852385